# ఎమ్మెల్యే విజయరమణారావుకు మంత్రి హోదా

## – మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ ఘన సన్మానం



ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శనివారం 25, జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



మూతపడిన ఆశ్రమ పాఠశాల..

# కబ్జాదారుల కన్ను..!

- 33 ఏళ్ల విద్యాసేవకు తెర
- కబ్జాల ముప్పులో విలువైన ప్రభుత్వ స్థలం
- తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రజల డిమాండ్

జమ్మికుంట, జూలై24 (ప్రజాజ్యోతి ):

ఒకప్పుడు పేద విద్యార్థులకు విద్యతో పాటు వసతి కల్పిస్తూ వేలాది మంది జీవితాలకు బాటలు వేసిన జమ్మికుంట సాంఘిక సంక్షేమ ఆశ్రమ ప్రాథమిక బాలికల పాఠశాల నేడు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. 2023 లో అడ్మిషన్లు లేక మూతపడిన ఈ పాఠశాల భవిష్యత్‌పై ఇప్పటికీ అధికారులలో, రాజకీయ నాయకులలో ఎలాంటి స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణ నడిబొడ్డున ఉన్న విలువైన ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉండడంతో కబ్జాల భయం వెంటాడుతోంది. జమ్మికుంట నూతన మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్నప్పటికీ స్థానిక కౌన్సిలర్లు ప్రతినిత్యం పాఠశాల ముందు నుంచి వెళ్తునప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు కోసం అధికారులతో స్పందించిన నాధుడే కరువయ్యాడు.

9లో.





## సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన, డిసిపి రామ్ రెడ్డి

సుల్తానాబాద్, జూలై 24: (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జోన్ పరిధిలోని సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి (ఐపీఎస్) శుక్రవారం వార్షిక తనిఖీ చేశారు. ముందుగా పోలీసు వందనాన్ని స్వీకరించిన ఆయన అనంతరం గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల

## కాల్పుల కేసును ఛేదించిన పోలీసులు



- ఆస్తి వివాదమే హత్యాయత్నానికి కారణం
- సుపారీ ఇచ్చి కాల్పులకు కుట్ర, నలుగురు అరెస్ట్

6లో.

## భూ భారతి రీ––సర్వే ద్వారా భూముల

# హక్కులకు శాశ్వత భద్రత

– రైతులు పూర్తి సహకారం అందించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

– సంగెం గ్రామంలో భూ భారతి రీ––సర్వే అవగాహన సదస్సు

5లో.



# ముస్తాబాద్‌లో భారతీయ జనతా పార్టీ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సమీక్ష సమావేశం



ముస్తాబాద్, జూలై 24 (ప్రజా జ్యోతి ):రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ అధ్యక్షతన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై మండల స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన తొలి సభ్యులు, బూత్ స్థాయి బాధ్యులు, బీఎల్ఏ-2లు పాల్గొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ కన్వీనర్ ఆంటోనీ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డిలను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంటోనీ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్ల తొలగింపు, వివరాల సవరణ, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై బూత్ స్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బలోపేతంలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర కీలకమని అన్నారు. రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి ఇంటిని చేరుకుని ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ పురోగతిని సమీక్షించి, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై తొలి సభ్యులు, బీఎల్ఏ-2లతో చర్చించారు. బూత్‌ల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిర్ణీత గడువులోపు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా, మండల నాయకులు కూడా పలు సూచనలు చేస్తూ ఓటరు జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఎదునూరి గోపి, బుచ్చెల్లి మహేశ్వరి, ఉప సర్పంచ్‌లు కోలా కృష్ణ, గాడిచర్ల శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం ప్రతి బూత్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

# ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట జూలై 24(ప్రజా జ్యోతి); గంభీరావు పేట మండలంలో శుక్రవారం కేటీ రామారావు 50వ పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాస్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు హాజరై చేరాల లహరిక ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. హెల్త్ క్యాంపులో ప్రజలకు వివిధ రకాల వైద్య సేవలు అందించారు.,తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) గారి తనయుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావు గారి 50వ పుట్టినరోజును పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలో సేవా కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కాలం నుండి కేటీఆర్ గారి నాయకత్వం, బీఆర్ఎస్



పార్టీ తొమ్మిన్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా,సంక్షేమ బాటలో విరాజిల్లిన విషయాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాపా గారి వెంకట స్వామి గౌడ్, చేరాల వెంకటస్వామి, ఏగ దండి స్వామి, పిట్ల శ్రీమతి, లక్కిరెడ్డి లత, సింగారం నాగరాజ్ గౌడ్, శనికరపు ఆనందం, ఈరవేణి శివయ్య, బీరువా కుతుబ్, గ్యార దేవరాజ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కేటీ రామారావు జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం




ముస్తాబాద్, జూలై 24 (ప్రజా జ్యోతి ):రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మీరుపాల విజయ్‌కుమార్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న సుమారు 50 మంది వృద్ధులకు భోజనం వడ్డించి, వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల, నేరెళ్ల గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేటీ రామారావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత పదవులు అలంకరించాలని, తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీరుపాల విజయ్‌కుమార్, బర్ల రవి, గీసా పరుశరాములు, తాళ్లపల్లి రాజుగౌడ్, అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి, పద్మ, విజయ, స్వరూప, రమ్య పాల్గొన్నారు.

# ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన కేటీఆర్

## –నేడు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ఐటీ రంగం

## – జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి



చొప్పదండి, జూలై 24(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన ఐటీ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, హైదరాబాదును ఐటి హబ్ గా తీర్చిదిద్ది నేడు నిరుద్యోగులకు అనేక ఉద్యోగాలు కల్పించిన ఘనత బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకె దక్కుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. కే టి ఆర్ జన్మదినం పురస్కరించుకొని చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కేటీఆర్ పేరు మీద ముద్రించిన నోట్ బుక్ లను అందజేశారు. ఏనుగు రవీందర్ రెడ్డి అందించిన నోట్ బుక్ లను ను కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మండల బి. ఆర్. ఎస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు నలుమాచు రామకృష్ణ, కొత్తూరి మహేష్, బిసవేణి రాజశేఖర్, ఎండి అజ్జు, సీపెల్లి గంగయ్య, నరేష్ రావణ్, కొత్తపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానల్లోకెల్లఅన్నదానంమిన్న ,అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ



వేములవాడ,జులై,24:ప్రజాజ్యోతి.వేములవాడ పట్టణంలో వేముల వాడ చారిట్రబుల్,ట్రస్టుఆధ్వర్యంలోశుక్రవారంరోజు నటీ.టీ .డీధర్మశాల రాజన్నభీమేశ్వరఆలయాల వద్దఅన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీరాష్ట్రకార్యవ ర్గసభ్యులు ,ప్రతాప. రామకృష్ణపుట్టినరోజుసందర్భంగాబీ. జె. వై. ఎం. టౌన్,ప్రెసిడెంట్,కీసరి. యశ్వంత్,అన్నదానానికివిరాళంఇచ్చారు. రామకజానకిసుందరిజయంతిసందర్భంగావీరికుమారుడుచిరంజీవిఅభిరాంశర్మ,కూతురు,షణ్ముఖప్రియ,కుటుంబసభ్యులు,ఈశ్వరగారి. రమణ,డాక్టర్. భవాని,దంపతులుకుటుంబసభ్యులుఅన్నదానంచేశారు. మీపుట్టినరోజు,మీ పెళ్ళిరోజు,పేదలకు ఒక్కపూట అన్నదానం చేయల నుకునేదాతలు,ట్రస్టుసభ్యులనుగా నిట్రస్ట్ ,నంబరు 924693938 8 సంప్రదించాలని, ట్ర స్టుని ర్వాహకు లుమధు . మహే ష్,కోరారు. కార్యక్రమంలోట్రస్టుసభ్యులుమధు. మహేష్,పసుల. శ్రీధర్,డాక్టర్. రవీందర్ ,బీజేపీపట్టణఅధ్యక్షులు,రాపెల్లి. శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు



## బిజెపి బిఎల్ఎ 2 లకు అవగాహన కల్పించిన జిల్లా బిజెపి నాయకులు



గంభీరావుపేట జూలై 24 (ప్రజా జ్యోతి): సర్, కార్యక్రమం లో భాగంగా గంభీరావు పేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం బిఎల్ఎ -2 మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశం ముఖ్య అతిథులు ఆంటోనీ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి పాల్గొని ఆంటోనీ రెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశంలో ముఖ్యంగా ఫారం-6, -7, -8 పై అవగాహన కల్పించారు. ఓటరు నమోదు, సవరణలు, తొలగింపు అంశాలపై చర్చించడం జరిగిందని, అందువల్ల సంబంధిత బి ఎల్ ఎ 2 సభ్యులకు క్రింది వాటికోసం వివరించడం జరిగింది ఫారం-6 కొత్త ఓటరు నమోదు,ఫారం-7 ఓటరు పేరు తొలగింపుఫారం8 ? వివరాల సవరణ / మార్పులు వంటి ముఖ్య అంశాలపై ఈ సమావేశంలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఎల్ ఎ 2 లు జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నర్సింలు శ్రీనివాస్ చారి తిరుపతి చంద్రం యాదవ్ శ్రీనివాస్ గౌడ్ నరేష్ నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో భక్తిశ్రద్ధలతో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-కేటీఆర్ పేరిట ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు**

**-మల్లన్న ఆలయానికి రూ.50 వేల విలువైన ఏసీని విరాళంగా అందజేసిన మాజీ జెడ్పీటీసీ గంట రాములు యాదవ్**



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 24 (ప్రజాజ్యోతి ): బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను ఓదెల మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) ఆలయంలో కేటీఆర్ పేరిట ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరిన్ని విజయాలు చేకూరాలని ప్రార్థించారు.కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ జెడ్పీటీసీ, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు గంట రాములు యాదవ్ తన తల్లి కీర్తిశేషులు గంట కొమరమ్మ ట్రస్ట్ పేరిట రూ. 50 వేల విలువైన ఎయిర్ కండీషనర్‌ను ఆలయ ఈవో సదయ్యకు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేందుకు ఈ విరాళం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ కేటీఆర్ ఆశయాలు, సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నానని అన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజాభిమానాన్ని చూరగొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కేటీఆర్ జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు, భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచులు కనికిరెడ్డి సతీష్, గ్యారవేన విజయ-నాగరాజు, మద్యవేన రవి యాదవ్, జీల రాజు యాదవ్, నాయకులు ఆళ్ల రాజిరెడ్డి, ఆరెల్లి మొండయ్య, పోతుగంటి రాజు, ఐరెడ్డి కిషన్ రెడ్డి, చింతం వెంకటస్వామి, బోడగుంట నరేష్, తీర్థాల కుమార్, మేడగొని శ్రీకాంత్, రాచర్ల కుమార్, సూత్రాల శ్రావణ్, మద్దెల శ్రీనివాస్, అంజిరెడ్డి తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకై పాటుపడాలి



చొప్పదండి, జూలై 24 (ప్రజా జ్యోతి): హిందూ ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలని స్వామి బాచంపల్లి సంతోష్ శర్మ పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ చైర్మన్, మాజీ జడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన ధర్మోపన్యాసం ప్రవచనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అన్ని ధర్మాలలో కన్నా హిందూ ధర్మం ఎంతో గొప్పదని, ఆ హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రపంచంలో అందరూ బాగుండాలని భగవంతుని ధ్యానించేది కేవలం మన భారతదేశం మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. మానవజన్మ శాశ్వతం కాదని, భగవంతుడే శాశ్వతమని ప్రతి ఒక్కరికి అండగా ఆ భగవంతుడే ఉంటాడని, ప్రతి ఒక్కరూ భగవంతుడిని ధ్యానిస్తే అన్ని కష్టాలను ఆయనే మాయం చేసి చల్లగా చూస్తాడని అన్నారు. భగవంతుని ధ్యానం చేసుకోవడం అలవర్చుకొని హిందూ ధర్మ సంస్కృతిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోమాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, భక్త మార్కండేయ యువజన సంఘం సభ్యులు ఎలిగేటి తిరుపతి, భోగ హరి కిషన్, ఎనగందుల మల్లేశం, సిరిపురం మల్లేశం, దండే లింగయ్య, దూస రాము, సిరిపురం ప్రేమ్ కుమార్ ,సిరిపురం లింగం, అనుమాండ్ల సత్యానందం, దూస రమేష్ ,గుడ్ల నరసయ్య, శ్రీనివాస్ ,వల్లాల సంతోష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు కటకం భూమయ్య, కొల్లూరి ఆనందం, కొత్తపల్లి లక్ష్మణ్ బాబు, భజన భక్తులు దండే రాజయ్య, చీకట్ల లచ్చయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ ధ్యేయం



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 24 (ప్రజాజ్యోతి): ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే పీఆర్టీయూ తెలంగాణ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దపల్లిలో నిర్వహించిన పీఆర్టీయూ తెలంగాణ జిల్లా సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మందికి పైగా సభ్యులతో పీఆర్టీయూ దేశంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమని పేర్కొన్నారు. రెండు నెలల్లో పీఆర్సీ అమలుకు కృషి చేస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. హెల్త్ కార్డులు, పెండింగ్ బిల్లులు, సీపీఎస్ రద్దు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు వంటి అంశాలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1 నుంచి ప్రత్యక్ష ఉద్యమం చేపడతామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే పాలకవర్గం ధ్యేయం

**- విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి**



చొప్పదండి, జూలై 24 ( ప్రజా జ్యోతి): చొప్పదండి సింగిల్ విండో లో నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులందరి పరిచయ కార్యక్రమం అనంతరం సహకార సంఘం అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మొదటి సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా నూతన పాలకవర్గం పనిచేస్తుందని, రైతులకు అందే ఎరువులు, విత్తనాలు, పంట ఋణాల పంపిణీని మరింత సులభతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు జవాబుదారీగా ఉంటామని అన్నారు. రైతులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎలాంటి రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పరంగా అందే పథకాలు, రుణాలను పారదర్శకంగా అందించి సంఘాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో వైస్ చైర్మన్ నిజానపురం చందు, డైరెక్టర్లు మారు తిరుపతి రెడ్డి, కొట్టే చందు, తాళ్ళపెల్లి పద్మ, లింగంపల్లి దేవదాస్, గంకిడి కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి గణ పతి రెడ్డి, పూదరి సత్యం, గాండ్ల రాజయ్య, కుర్ర రాజయ్య, భక్తు లక్ష్మి, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడపట్టణంలోవీ.టి.డి.ఏఅభివృద్ధిపనుల నుక్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



వేములవాడ,జులై,24:ప్రజాజ్యోతి.వేములవాడటెంపు ల్ఏరియాడెవలప్మెంట్అథారిటీ ఆధ్వర్యంలోచేపడుతున్నశ్రీరాజరా జేశ్వస్వామి దేవస్థానంవిస్తరణఅభివృద్ధిపనులు,నిత్యానదానసత్రమునిర్మాణం,గుడిచెరువుబండ్,పార్కుఅభివృద్ధిసుందరీకరణ,బద్ది పోచమ్మఆలయవిస్తరణనిర్మణ పనులనురాజన్నసిరిసి ల్లజిల్లాకలెక్టర్,శుక్రవారం రోజునక్షేత్ర స్థాయిలోపరిశీలిం చిసంబంధితఅ ధికారుల కుపలుసూచనలుచేశారు రాజరాజేశ్వరస్వామిదేవస్థాన ంఅభివృద్ధి పనులనప్రణాళికప్రకారంచేపట్టివేగవ ంతంగాపూర్తి చేయాలని ఆదేశించారు ప్రధానఆలయంనుంచితిప్పా పురంబ్రిడ్జివరకుచేప డుతున్న80 ఫీట్ల రహదారివిస్తరణపనులపురోగతికలెక్టర్ ,క్షేత్రస్థాయిలో పరిశీలించారు అనంతరముబద్దిపోచమ్మఆలయవిస్తరణపనులనుపరిశీలి ంచినకలెక్ట ర్,గడువు లోగాపనులనువేగవంతంగాపూర్తిచేసేలచూడాలనిసంబంధితఅధికా రులకుఎప్పటికప్పుడుపర్యవేక్షణచేయాలని సూచించారు.ఈకార్యక్రమం లోఆర్డిఓకే.ఎ స్.బి. కుమారి, ఆర్.అండ్ ,ఆర్,ఎస్.ఈ,బిమ్లా,ఈ.ఈ,నర్సింహాచారి,పర్యాటకశాఖఎస్ .ఇ,సరిత,ఆలయఈఈరాజ ేష్,నీటిపారుదలశాఖ, ఈ.ఈదయాకర్, మునిసిపల్,కమిసినర్,లోకేష్,తహసీల్దార్, జయంత్ తదితరులు పాల్గొన్నారు

## జూలై 30న టాస్క్, ఎలెన్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళా

### – జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి, ప్రతినిధి జూలై – 24 ప్రజా జ్యోతి; జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, పెద్దపల్లి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్, ఎలెన్ గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో జూలై 30, 2026న పెద్దపల్లిలోని టాస్క్ రీజనల్ సెంటర్‌లో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలో ఉద్యోగాల భర్తీ కోసం 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 18,000 నుంచి రూ. 20,000 వరకు వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఉచిత భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అదే రోజు బీఎస్సీ కెమిస్ట్రీ, బీఎస్సీ బయోటెక్నాలజీ పూర్తి చేసిన అభ్యర్థుల కోసం మూడు నెలల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ప్రోగ్రామ్ కు నమోదు, ఎంపిక ప్రక్రియ కూడా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించి, అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఆసక్తి



గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాలు, ఆధార్ కార్డు, ఇతర అవసరమైన పత్రాలతో జూలై 30, 2026న పెద్దపల్లి ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్‌కు హాజరై ఇంటర్వ్యూలు, నమోదు ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ ప్రత్యేక జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలోపేర్కొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వానకాలం సాగు ఎల్నినో ప్రభావంపై అవగాహన కార్యక్రమం



ఇల్లంతకుంట జూలై 24 (ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి రామోజీపేట, చిక్కుడువానిపల్లి, తిప్పాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలలో శుక్రవారం రోజు వానకాలం సాగు, ఎల్ నినో ప్రభావం పై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ప్రవీణ్ మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం ఎల్నినో ప్రభావం వలన భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టడంతో, బోర్లలో, బావులలో నీటి మట్టాలు తగ్గుతున్నాయని తెలిపారు . చెరువులు పూర్తిస్థాయిలలో నిండే పరిస్థితి కనిపించడం లేదు. చివరి దశలోవర్షాలు వచ్చిన కూడా చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉంది . రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత భాగంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు . తక్కువ నీటితో సాగు చేయగల పంటలు జొన్న పెసర, మినుము, కంది, పొద్దు తిరుగుడు, ఆముదం, పంటలు సాగు చేయాలి . రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉంటుంది . నీటిని ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని తెలిపారు . రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి సాగును కొంత మేర తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,వీ=ాసురేష్, వీ–ాణూ శశికళ, వ్యవసాయ విస్తీరణ అధికారులు అభిషేక్,రవళి,ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పంచాయతీ కార్యదర్శులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయరమణారావుకు మంత్రి హోదా

### – మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ ఘన సన్మానం



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 24 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి హోదా కల్పించిన సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, పూలమాల వేసి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజనవేన సదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, ఆశన్నపల్లి సర్పంచ్ గాజుల మోహన్, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మదాసి సతీష్, పందిల్ల మాజీ ఎంపీటీసీ రావి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సర్ సర్వేను వెంటనే పూర్తి చేయాలి.

### – ఆర్డీవో. బొద్దుల గంగయ్య.



కాల్వ శ్రీరాంపూర్ జూలై 24 (ప్రజా జ్యోతి) సర్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని. ఆర్డీవో బొద్దుల గంగయ్య. రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నీ తహసిల్దార్ కార్యాలయంలో. శుక్రవారం రోజున రెవెన్యూ సిబ్బందితో సర్ సర్వేపై అవగాహన సమావేశాన్నినిర్వహించారు. పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినోద్ .సాబీర్. జిపిఓ లు. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే. చింతకుంట విజయరమణరావును సన్మానించిన. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.



కాల్వ శ్రీరాంపూర్ జూలై 24 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావుకు. రాష్ట్ర మంత్రి హోదా కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ. శివ పల్లి లో తన స్వగృహంలో శుక్రవారం రోజున కలిసి. శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈయన వెంట. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. తదితరులు ఉన్నారు.

## గర్రెపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్‌కు సన్మానం



సుల్తానాబాద్ జులై 24 (ప్రజా జ్యోతి) మండలంలోని గర్రెపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బండారి రమేష్‌ను మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు శుక్రవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్యాబినెట్ హోదా లభించిన ప్రభుత్వ విప్ విజయరమణారావుకు అభినందనలు



పెద్దపల్లి ప్రతినిధి, జూలై 24 ప్రజాజ్యోతి: రాష్ట్ర క్యాబినెట్ హోదా లభించిన తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో పెద్దపల్లి సిటీ కేబుల్ ఎండీ, పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు, టీయూడబ్ల్యూజే, హెచ్-143, టీఈఎంజేయూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు కొట్టే సదానందం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా విజయరమణారావును శాలువాతో సన్మానించి, పూల బొకే అందజేశారు. రాష్ట్ర క్యాబినెట్ హోదా లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. దీనికి విజయరమణారావు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగపూర్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు



కొడిమ్యాల, జూలై 24,(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్క రించుకుని సింగపూర్‌లో నివసిస్తున్న తెలంగాణ ఎన్నారైలు శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాలకు చెందిన ఎన్నారైలు ఒకేచోట చేరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్ జన్మదిన కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. రంజిత్ రావు, పెద్ది చంద్రశేఖర్ రెడ్డి, సూపర్ డీలక్స్ హోటల్ శ్రీకాంత్, ఉష ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో రంజిత్ రావు, పెద్ది చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, రంజిత్ రెడ్డి, సినీ దర్శకుడు రజిని కుమార్తె అలేఖ్య, బైరి రవి, జిత్తు మణికంఠ, రవికిరణ్‌తో పాటు సుమారు 50 మంది ఎన్నారైలు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన, డిసిపి రామ్ రెడ్డి





సుల్తానాబాద్, జూలై 24: (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జోన్ పరిధిలోని సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి (ఐపీఎస్) శుక్రవారం వార్షిక తనిఖీ చేశారు. ముందుగా పోలీసు వందనాన్ని స్వీకరించిన ఆయన అనంతరం గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను పరిశీలించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సీఐకి సూచించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంగా ఆహ్వానించి, వారి సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించాలని, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడంలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలని డీసీపీ సూచించారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, సీసీ కెమెరాల ప్రాధాన్యంపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం డీసీపీ బి. రామ్‌రెడ్డి పోలీసు అధికారులతో కలిసి సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతి రీ--సర్వే ద్వారా భూముల హక్కులకు శాశ్వత భద్రత

**- రైతులు పూర్తి సహకారం అందించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...**

**- సంగెం గ్రామంలో భూ భారతి రీ--సర్వే అవగాహన సదస్సు.**







(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 24) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ--సర్వే కార్యక్రమం శుక్రవారం కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని సంగమేశ్వర ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రి--సర్వే ద్వారా గ్రామంలోని అన్ని భూములను శాస్త్రీయ పద్ధతిలో కొలిచి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త మ్యాపులను రూపొందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు చురుకుగా పాల్గొని సర్వే బృందానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భూ భారతి రీ--సర్వేలో భాగంగా ముందుగా గ్రామ సరిహద్దులను శాశ్వతంగా నిర్ధారిస్తారు. అనంతరం గ్రామ కంఠం (ఇళ్ల విస్తీర్ణం ఉన్న ప్రాంతం) లోని ప్రతి ఇంటిని ఆధునిక సర్వే పరికరాల ద్వారా మళ్లీ కొలిచి పాయింట్లు నమోదు చేసి గ్రామంలోని ఇళ్ల సరిహద్దులను ఖరారు చేస్తారు. తదుపరి దశలో ప్రభుత్వ భూముల సరిహద్దులను గుర్తించి సర్వే నిర్వహిస్తారు ఇందులో ప్రభుత్వానికి చెందిన చెరువులు, కాలువలు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, పోరంబోకు భూములు మరియు ఇతర ప్రభుత్వ ఆస్తులన్నింటినీ కచ్చితంగా మ్యాపింగ్ చేసి నమోదు చేస్తారు. గ్రామ సరిహద్దు, గ్రామ కంఠం, ప్రభుత్వ భూముల సర్వే పూర్తయిన తర్వాత పట్టా భూముల రీ-- సర్వే ప్రారంభమవుతుంది. ఇందుకోసం ప్రతి రైతుకు భూభారతి చట్టం ప్రకారం 9(1)నోటీసు జారీ చేసి ముందస్తు సమాచారం అందజేస్తారు. నోటీసులో పేర్కొన్న తేది, సమయానికి రైతులు తప్పనిసరిగా తమ భూమి వద్ద హాజరుకావాలని సూచించారు. సర్వే సమయంలో రైతు ప్రస్తుతం అనుభవిస్తున్న (ఎంజాయ్ మెంట్ లో ఉన్న) భూమి ఆకృతి, హద్దులు, మూలాల పాయింట్లు, భూమి యొక్క వాస్తవ స్థితిని ఆధునిక సర్వే పరికరాల సహాయంతో నమోదు చేసి, ఖచ్చితమైన కో--ఆర్డినేట్లతో కొత్త డిజిటల్ మ్యాపులు రూపొందిస్తారు. రైతులు గ్రామ సరిహద్దు నిర్ణయించే సమయంలో, తమ భూముల సర్వయించే సమయంలో తప్పనిసరిగా అక్కడే ఉండి, తమ భూమి హద్దులను స్పష్టంగా చూపించి సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు. ప్రజల సహకారంతోనే భూభారతి రీ--సర్వే కార్యక్రమం పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి అవుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు గ్రామ ప్రజలు, రైతులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై భూ భారతి రీ--సర్వే పై పూర్తి అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు. భూముల పై భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించి ,ప్రతి భూ యజమానికి స్పష్టమైన హక్కులను కల్పించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరూ సహకరించాలని కోరారు. సంగెం గ్రామంలో పంచాయతీ భవనం ,వివో భవనం ,డ్రైనేజీల నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని పరిశీలించి పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ చైతన్య ,ఎంపీడీవో రామకృష్ణ,రెవెన్యూ అధికారులు ,సర్వేయర్ కుమారస్వామి సంబంధిత అధికారులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా గ్రామసభ ఘనంగా నిర్వహణ



**మెట్ పల్లి, జూలై 24,ప్రజా జ్యోతి:** వెంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మహిళా గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళా సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాకాల రాజు, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్, వార్డు సభ్యులు చంద్రచారి దశకంఠరాజు, నల్ల రాజశేఖర్, గోరుమంతుల రఘు, శ్రీరాముల పద్మ, బక్కి సోని, బీర్కుల మౌనిక, మహిళా సంఘాల సీసీ సురేఖ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల అధ్యక్షులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడంతో పాటు పొదుపు అలవాటు పెంచుకొని కుటుంబ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మహిళల ఆరోగ్యం, బాలికల విద్య, పోషకాహారం, పరిశుభ్రత, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. గ్రామ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామసభలో తెలుసుకొని, వాటి పరిష్కారానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమం ముగింపులో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచిస్తూ, పచ్చదనం పెంపుదలతో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని భావితరాలకు అందించవచ్చని సర్పంచ్ వివరించారు. అనంతరం మహిళలు తమ సమస్యలు, సూచనలను గ్రామసభలో వెల్లడించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ పంచాయతీ హామీ ఇచ్చింది.

# కాల్పుల కేసును ఛేదించిన పోలీసులు

- ఆస్తి వివాదమే హత్యాయత్నానికి కారణం
- సుపారీ ఇచ్చి కాల్పులకు కుట్ర, నలుగురు అరెస్ట్






**మెట్‌పల్లి, జూలై 24, ప్రజా జ్యోతి:** మెట్‌పల్లి పట్టణంలో ఇటీవల సంచలనం సృష్టించిన కాల్పుల ఘటనను జగిత్యాల జిల్లా పోలీసులు ఛేదించారు. కుటుంబ ఆస్తి వివాదాల నేపథ్యంలో సొంత అన్న భార్యను హత్య చేయాలనే ఉద్దేశంతో ముందస్తు పథకం ప్రకారం సుపారీ ఇచ్చి కాల్పులకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, హత్యాయత్నానికి ఉపయోగించిన నాటు పిస్టల్, రెండు సజీవ కార్ట్రిడ్జీలు, హోండా పాషన్ ప్రో మోటార్ సైకిల్, ఐఫోన్--11 మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మెట్‌పల్లి డీఎస్పీ ఎ. రాములు పర్యవేక్షణలో సీఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ పి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఆర్థిక లావాదేవీలు, మొబైల్ కాల్ డేటా, నిందితుల కదలికలను విశ్లేషించి కేసును విజయవంతంగా ఛేదించింది. పోలీసుల వివరాల ప్రకారం, పోచమ్మవాడకు చెందిన గోనెల శంకర్ అలియాస్ జేసీబీ శంకర్, అతని భార్య అనూష, బంధువు గోపి ముత్తయ్య కలిసి కుటుంబ ఆస్తి వివాదాల కారణంగా గోనెల లక్ష్మిని హత్య చేయాలని కుట్ర పన్నారు. ఈ కుట్రలో భాగంగా తమ వద్ద పనిచేసే ఉత్తరప్రదేశ్‌కు చెందిన జేసీబీ డ్రైవర్ సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మకు డబ్బు, విదేశాలకు పంపిస్తామనే ఆశ చూపి హత్యకు ఒప్పించారు. సచిన్ వర్మ ఉత్తరప్రదేశ్‌లో రూ. 40 వేలతో ఒక నాటు పిస్టల్, మూడు కార్ట్రిడ్జీలను కొనుగోలు చేసి మెట్‌పల్లికి తీసుకువచ్చాడు. అనంతరం జూన్ 15 అర్ధరాత్రి గోనెల లక్ష్మి ఇంటికి వెళ్లి వరండాలో నిద్రిస్తున్న ఆమెపై కాల్పులు జరిపాడు. అయితే బుల్లెట్ లక్ష్యాన్ని తప్పి ఆమె ఎడమ చెంపకు తగలడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. బాధితురాలి శస్త్రచికిత్సలో బుల్లెట్ బయటపడటంతో కేసు దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. శాస్త్రీయ ఆధారాలతో పోలీసులు కుట్రను ఛేదించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నిందితులు:గోనెల శంకర్ అలియాస్ జేసీబీ శంకర్ (ఏ–1)గోనెల అనూష (ఏ–2)గోపి ముత్తయ్య అలియాస్ ముత్తన్న (ఏ–3)సచిన్ కుమార్ అలియాస్ సచిన్ వర్మ (ఏ–4), ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్స్వాధీనం చేసుకున్నవి:ఒక నాటు పిస్టల్‌రెండు సజీవ కార్ట్రిడ్జీలుహోండా పాషన్ ప్రో మోటార్ సైకిల్‌ఐఫోన్--11 మొబైల్ ఫోన్‌ఈ కేసును అంతర్రాష్ట్ర స్థాయిలో సమర్థవంతంగా దర్యాప్తు చేసి ఛేదించిన మెట్‌పల్లి సీఐ బి. సురేష్‌బాబు, ఎస్ఐ పి. కిరణ్ కుమార్ మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ ఎ. రాములు అభినందించారు.

### ప్రభుత్వ పాఠశాల లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం....

**ఎల్లారెడ్డిపేట జూలై 24 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పేట మండలంలో ని రాచర్ల గొల్లపల్లిలోని అంబేద్కర్ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తన మొదటి జీతాన్ని పాఠశాల విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్ (శుద్ధ జల కేంద్రాన్ని) కి 26 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు . బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదిన శుభ సందర్భంగా ఆ పాఠశాలలో యంత్రాన్ని పాఠశాల విద్యార్థులకు అందజేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి కృష్ణ హరి ఉపాధ్యాయులు విద్యార్థులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



### భూ రీ సర్వే తో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం




**ఎండపల్లి, జూలై 24, ప్రజా జ్యోతి** భూభారతి భూరీ సర్వే తో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ అన్నారు. ఎండపల్లి మండలం ఉండేడ గ్రామంలో భూ భారతి రీ సర్వేపై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉండేడ గ్రామంలో భూ భారతి రీ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ అన్వేష్, జీపీఓ సుజాత గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి,పంచాయతీ పాలక వర్గ సభ్యులు,రైతులు పాల్గొన్నారు

### జల సంరక్షణే లక్ష్యంగా జలసిరి పనులు



**కొడిమ్యాల, జూలై 24 (ప్రజాజ్యోతి):** జలసిరి– నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం పలు నీటి సంరక్షణ పనులకు భూమిపూజ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంత, బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, దూలగొట్ట వద్ద వాటర్ స్టోరేజ్ పాండ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో నీటి కొరతను నివారించేందుకు ఈ పనులు దోహదపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ రఘువరన్, ఎంపీడీఓ స్వరూప, ఉప సర్పంచ్ నరసయ్య గౌడ్, జిల్లా టెక్నికల్ టీం సభ్యుడు మనోజ్, ఏపీవో సతీష్, టెక్నికల్ అసిస్టెంట్ కొండు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాధ, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### కళాశాలల బంద్ విజయవంతం



**రాయికల్, జూలై 24 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ లతో గాయపడిన విద్యార్థులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం ఎన్ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్ బందు పిలుపుమేరకు రాయికల్ పట్టణంలోని జూనియర్ కళాశాలల బందు విజయవంతమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ కి కారకులైన వారిపై అదేవిధంగా లీకేజ్ గా నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ కేంద్రంగా విద్యార్థులు జంతర్ మంతర్లో ధర్నా చేస్తుంటే విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అత్యంత దారుణమని బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ నాయకులు అల్లె పురుషోత్తం, సుధ వేణి మురళి గౌడ్,అనుమండ్ల తేజ,కాశ వేణి రాజేష్,గట్టు నవీన్,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శ్రీరాముల సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు..
## కల్లూర్‌లో నీట్ లీకేజీ నిరసన బంద్



(కోరుట్ల రూరల్, ప్రజాజ్యోతి, జూలై 24) కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఇటీవల నీట్ పరీక్ష పత్రాల లీకేజ్ కు నిరసనగా ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బందుకు సంపూర్ణ మద్దతుగా కల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను బందు ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్నేని రమేష్ మాట్లాడుతూ. విద్యార్థుల భవిష్యత్తుకు భంగం కలిగించే ఎటువంటి విషయమైనా సహించబోమని. వారికి న్యాయం చేకూరాలని చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్, వార్డు సభ్యులు శ్రీధర్, గంగాధర్, కాంగ్రెస్ నాయకులు కర్ర రమేష్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## పూలు పండ్లు కూరగాయల సాగుపై సబ్సిడీ కలవు
## రైతులు సాద్వినియోగం చేసుకోవాలి :ఎం అర్చన



(గొల్లపెల్లి జులై 24 ప్రజాజ్యోతి) జగిత్యాల జిల్లా గొల్లపెల్లి  మండలం శంకర్రావు పేట గ్రామపంచాయతీ ఆవరణలో డివిజనల్ ఉద్యాన అధికారి అర్చన  సర్పంచ్ గోలి గంగారెడ్డి ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కృష్ణ ఆధ్వర్యంలో ఎల్లినో ప్రభావం దృష్టిలో ఉంచుకోని రైతులు ఉద్యాన పంటల సాగు ఆయిల్ పామ్ సాగు మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ ఆధునిక పద్ధతులు కూరగాయల సాగు మరియు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలపై సమగ్ర సమాచారం అందజేశారు ఉద్యాన శాఖ తరపున పండ్లు పూలు కూరగాయలు సాగు చేసే రైతులకు వివిధ రకాల సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని వివరించారు కాబట్టి సమీప గ్రామాల రైతు సోదరులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రయోజనం పొందవలసిందిగా ఆమె కోరారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ గోలి గంగారెడ్డి వంశీ కృష్ణ సత్తయ్య మరియు రైతులు పాల్గొన్నారు

## ఇంటింటికి మొక్కలు పంపిణీ
**– సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ**



**తిమ్మాపూర్, జులై 24( ప్రజాజ్యోతి )** ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి  సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, పాలక వర్గం తో కలిసి ప్రారంభోత్సవం చేశారు ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనుటకు  ప్ర భుత్వం ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, వ్యవసాయ పొలాల వద్ద వున్నా కుం ఓట, ఊట కుంటలు ఎండిపోయిన బోర్ బావుల వద్ద రీఛార్జ్ నిర్మాణాలు లాంటి నిర్మాణాలను చేపట్టినట్లయితే నీటి సమస్య రాకుం డా ఉంటుందని గౌరవ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ అన్నారు. ప్రభు త్వం ఈ దిశగా ముందడుగు వేసిందని విబి జి రాంజీ ద్వారా ఈ కార్య క్రవ ాలను చేపడుతుందని తెలిపారు. ఈ అవకాశం ప్రతి రైతు ఉపయో గించుకోవాలని స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం, ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ న్యాలపట్ల రమేష్, ఎ పి ఓ చంద్ర శేఖర్, పంచాయతీ కార్యదర్శి  పి రాజేష్,  ఫీల్డ్ అసిస్టెంట్ హన్మాండ్ల యా దగిరి,పాలకమండలి సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్‌గా కల్లేపల్లి జానీ బాధ్యతలు స్వీకరణ



**సుల్తానాబాద్, జూలై 24: (ప్రజా జ్యోతి)** రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారి శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తానని గర్రెపల్లి సింగిల్ విండో నూతన చైర్మన్ కల్లేపల్లి జానీ అన్నారు. శుక్రవారం ఆయన రెండోసారి సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించగా, వైస్ చైర్మన్‌గా మాజీ సర్పంచ్ బండారి రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి చైర్మన్ పదవిని అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా, విత్తనాలు, పంట రుణాలు అందేలా చర్యలు తీసుకుంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ రైతుకు చేరేలా కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే విజయరమణారావు రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. అనంతరం సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్, సీఈవో నబీయుద్దీన్ నూతన చైర్మన్ కల్లేపల్లి జానీ, వైస్ చైర్మన్ బండారి రమేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, సంఘ సభ్యులు కూడా నూతన పాలకవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు చిగిరి రాజశేఖర్ రెడ్డి, ఎర్రం రాజిరెడ్డి, ఆసరి రమ, దాసరి రాజిరెడ్డి, కొమురవెల్లి చక్రధర్, మిర్యాల సరోజన, పోచంపల్లి రాజు, పోతర వేణి తిరుపతి, రాయిళ్ల రాజమల్లు, తిప్పారపు స్వరూప, బిజిలి పెద్ద రాజయ్యతో పాటు రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి...

**–ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం..**
**– ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్...**




**సిరిసిల్ల టౌన్ జూలై 24(ప్రజాజ్యోతి):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నిరసనగా ఇంటర్, డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని, సుమారు 21 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి 2026 వరకు మొత్తం 142 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి, వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి వారిపైనే అణచివేత ధోరణిని అవలంబిస్తోందని మండిపడ్డారు. నీట్ పరీక్షలను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని వెంటనే రద్దు చేసి పారదర్శకమైన విశ్వసనీయమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే చర్య అని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ కర్కశమైన బీజేపీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించిన ఆయన, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంద్ విజయవంతం కు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, ఆర్ఎస్ఎఫ్ రాష్ట అధ్యక్షులు అంగురి రంజిత్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జశ్వంత్ , సాయితేజ, రాకేష్, హరీష్, వివేక్, స్నేహిత, సంజన, హరిణి, విద్య, మని, ప్రదీప్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతాప రామకృష్ణ 66వ జన్మదిన వేడుకలు



**వేములవాడ,జులై,24:ప్రజాజ్యోతి.** వేములవాడపట్టణంలోశుక్రవారం రో జునబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సనాతన ధర్మ పరిరక్షకుడు కాషాయ దళపతి ప్రతాప.రామకృష్ణ 66వపుట్టి నరోజుబిజెపిపట్టణ శాఖఆ ధ్వర్యంలోఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా భీమన్నఆలయంలో ప్రత్యేక  కోడెమొక్కలు అభిషేకాలు 66 కొబ్బరికాయల ు కొట్టిమొక్కుతీర్చుకున్నారు, వేడుకల అనంతరంఅన్నదా నకార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రా పల్లి. శ్రీధర్,మాట్లాడుతూవేమ ులవాడ ే అంటేరాజన్న,బిజెపిఅంటేరామన్నఅనే విధంగాబ కేపార్టీలోకొ నసాగుతూవేముల వాడలోబిజె పిబల ానికిదోహదపడుతూవేములవాడప్రజలకుఅన్నఅంటేనేనున్నాఅంటూ అందరితోఆప్యాయంగాఉండేరామన్ననిండునూరేళ్లఆరోగ్యంగాఉంటూఇలాగేసేవలందించాలని  కోరారు. ఈ  కార్యక్రమంలో కౌన్సిలర్స్,ముత్యం ,వంగల. శ్రీనివా స్,రాష్ట్ర. ఎస్సీమో ర్చాకార్యదర్శి,సంటి. మహేష్,బీజేపీసీనియర్నాయకులు,సంటి. అంజిబాబు,కోలా. కృష్ణసామీ,రేగుల. మల్లికార్జున్,బొనాల. శివ,మామిండ్ల. లక్ష్మిరాజం,బండ. మల్లేశం,అన్నం. నర్సయ్య,రేగుల. శ్రీకాంత్,కటకం. శ్రీనివాస్,నామాల. శేఖర్,గుడిసె. మనోజ్,బిల్లా. క్రిష్ణ,వాసం. మల్లేశం,డాక్టర్. వెంకన్న,పిన్నింటి. హన్మాండ్లు,చిక్కుడు. మల్లేశం,సగ్గు. రాహుల్,సత్యం,తిరమల్,తదితరులుపాల్గొన్నారు.



# ముస్తాబాద్‌లో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ సేవా కేంద్రం ప్రారంభం



ముస్తాబాద్, జూలై 24 ( ప్రజా జ్యోతి ): ప్రజలకు ఆధునిక డిజిటల్ బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ముస్తాబాద్‌లోని అమెజాన్ సీఎస్‌సీ ఆన్‌లైన్ సర్వీసెస్ కార్యాలయంలో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ సేవా కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ గ్రామంలోనే సులభంగా బ్యాంకింగ్ సేవలను పొందేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కేంద్రంలో కొత్త బ్యాంకు ఖాతాల ప్రారంభం, నగదు జమ, నగదు ఉపసంహరణ, ఆధార్ ఆధారిత బ్యాంకింగ్ సేవలు, నగదు బదిలీ, ఖాతా నిల్వ వివరాల పరిశీలన, మినీ ఖాతా వివరాల ముద్రణ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే కరువు పనుల వేతనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిధులు, గ్యాస్ సబ్సిడీ, పింఛన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమయ్యే నగదును ఆధార్ ఆధారిత సేవల ద్వారా ఈ కేంద్రంలోనే సులభంగా ఉపసంహరించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్, సతీష్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రజలు ఈ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకొని సమయాన్ని, ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకోవాలని వారు సూచించారు. సంప్రదించవలసిన చిరునామా: అమెజాన్ సీఎస్‌సీ ఆన్‌లైన్ సర్వీసెస్, స్టేట్ బ్యాంక్ ఎదురుగా, ముస్తాబాద్. ఫోన్: 8096444958.

# బిజెపి నేతలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు వ్యతిరేకమా!: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

### – 40 ఏళ్లలో జరగని విద్యారంగ అభివృద్ధిని నియోజకవర్గానికి తెచ్చిన ఆది శ్రీనివాస్

వేములవాడ, జూలై, 24: ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణములోని ఏం.ఎల్.ఏ,క్యా ంపుకార్యాలయంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లో వేములవాడ మునిసిపల్ చైర్మన్,పుల్కా ం. రాజు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ఆ పార్టీ నేతలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని వేములవాడ మున్సిపల్, చైర్మన్, పుల్కం. రాజు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసాన్ని గురువారం ముట్టడించేందుకు బిజెపి నాయకులు యత్నించిన తీరును ఖండిస్తూ శుక్రవారం పట్టణంలోని విప్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సంక్షేమాన్ని పక్కనబెట్టి బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్న తీరు వారి విద్యార్థి వ్యతిరేక విధానాలకు అద్దం పడుతోందని మండిపడ్డారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో తమ భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న విద్యార్థులను అకారణంగా అరెస్టు చేసి జైళ్లకు పంపడం దారుణమన్నారు. జైల్లో ఉన్న రాహుల్ గాంధీని కనీసం కన్నతల్లి సోనియాగాంధీ కూడా చూసేందుకు అవకాశం ఇవ్వని రీతిలో బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తోందని నిరసన వ్యక్తం చేశారు. అసలు ఏ ప్రాతిపదికన, ఏ కారణంతో విప్ ఆది శ్రీనివాస్ నివాసాన్ని ముట్టడించడానికి యత్నించారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అర్హత లేని వ్యక్తులు సైతం తమ స్థాయిని మరచి కాంగ్రెస్ పార్టీ నేతలపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, మాట్లాడే ముందు నాయకులు తమ స్థాయి ఏంటో గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న కృషియే నిదర్శనమని వివరించారు. గత 40 ఏళ్లలో నియోజకవర్గంలో ఏ ప్రజాప్రతినిధీ



చేయని విధంగా రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ. 40 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ ), 10 కోట్లతో అగ్రహారం డిగ్రీ కళాశాల, మేడిపల్లి మండలంలో రూ. 50 కోట్లతో జూనియర్ కళాశాలను మంజూరు చేయించి విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందిస్తున్నారని తెలిపారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ప్రశ్నిస్తూ, నియోజకవర్గంలో విద్యార్థుల కోసం బిజెపి తరఫున ఆయనేం చేశారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దేశ సమగ్రత కోసం ప్రాణాలనే అర్పించిన గాంధీ కుటుంబంపై బిజెపి నేతలు చిల్లర ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థులకు మేలు చేసే పనులను పక్కనబెట్టి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై మరోసారి ఇలాంటి చౌకబారు ముట్టడులకు, నిరసనలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని, తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్,పు ల్కం. రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్, రొండి. రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్క్ ముకుందరెడ్డి,మార్కెట్ కమిటీ,వైస్,చైర్మన్, కనికరపు.ం కేష్,మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు,కట్కూరి. శ్రీనివాస్,పీర్. మహమ్మద్ ,పులి. రాం బాబు,పొద్దుపొడుపు. లింగారెడ్డి, కూరగాయల .కొమురయ్య,చిలుక .రమేష్,నాగుల. విష్ణు,వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు,ఎలా. శ్రీనివాస్,తోట. రాజు,కొండ. శేఖర్,సిరిగిరి. శ్రీకాంత్,రామతీర్థపు. హరీష్,ఖమ్మం. గణేష్,కాంగ్రెస్ నాయకులు అక్కేనపెల్లి. నరేష్,పల్లెపు. రాజేందర్, దండుగుల. తిరుపతి,అబ్దుల్. రజాక్,ముద్రకోలా. వెంకటేశం, సీరం ప్రసాద్, మైలా రం రాము, తదితరులు పాల్గొ న్నారు

# వంశీ ఆత్మహత్య పాపం బిజెపి దే.... కేకే మహేందర్ రెడ్డి....

ఎల్లారెడ్డిపేట జూలై 24 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపెల్లికి చెందిన పిల్ల వంశీ గురువారం రోజున ఆత్మహత్య చేసుకుని సూసైడ్ నోట్లో మోడీ వీధి విధానాల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నారని సూసైడ్ నోట్ రాయడంతో ఆత్మహత్యకు బిజెపి కారణమని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో అన్నారు వంశీ తల్లి భారతవ్వ తండ్రి బాలయ్య తో మాట్లాడుతూ ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదుకుంటామని ఓదార్చారు పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుడిది రాజేందర్ సర్పంచ్ల ఫోరం కన్వీనర్ దొమ్మాటి నరసయ్య గౌస్ తదితరులు ఉన్నారు



# ఎల్నీనోపై రైతులకు అవగాహన



కొనరావుపేట, జూలై .24(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలంలోని (కొలనూర్) గొల్లపల్లె గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఎల్నీనో ప్రభావం వల్ల నీటి వనరులపై పడే ప్రభావం, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ పద్మ , ఎల్నీనో ప్రభావం వల్ల వర్షాలు ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున రైతులు కంది , పెసర, జొన్న, ఆముదం, ప్రొద్దుతిరుగుడు, వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో తొలకరి వర్షాల ద్వారా నీటి భద్రతను దృష్టిలో ఉంచుకుని, నీటి నిల్వలు మరియు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టి, వర్షపు నీటిని సంరక్షించే విధానాలను అనుసరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జం మల్లేశం, ఉప సర్పంచ్ ఏశ ప్రవలిక , మండల తహశీల్దార్ వరలక్ష్మి , ఎ పి ఓ శ్రీనివాస్, ఆర్ ఐ సంతోష్, పంచాయతీ సెక్రెటరీ రాజయ్య ,పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# గోదాముల నిర్మాణానికి స్థలాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్



వేములవాడ,జూలై,24: ప్రజాజ్యోతి. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సహకార శాఖ నేతృత్వంలో గోదాముల నిర్మాణానికి వేముల వాడ అర్బన్ మండలం అగ్రహారం సమీపంలోని తెట్టకుంట, మారు పాకలో స్థలాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు. వేము లవాడ అర్బన్ మండలం తెట్టకుంట, మారుపాక గ్రామంలో స్థలాలను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సహకార శాఖ నేతృత్వంలో గోదావలల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని, దానికి అనుగుణం గాముందుకు వెళ్లాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు మొదలుపెట్టి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదే శించారు. వేములవాడ అర్బన్ మండలం చింత లఠాణ ఆర్ అం డ్ ఆర్, కాలనీ వద్ద వేముల వాడ ఆర్డీఓ ,తహసీల్,సబ్,రిజిస్ట్రార్,కార్యాలయాల నిర్మాణానికి స్థలాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. సర్వే నంబర్, మొత్తం స్థలం విస్తీర్ణం తదితర అంశాలపై రెవెన్యూ అధికా రులను అడిగి తెలుసుకున్నారు. మిగతా సులు పూర్తి చేసి. .ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను జిల్లా కలెక్టర్, గరిమ అగ్రవాల్ ఆదేశించారు. అదనపు కలెక్టర్,గడ్డం. నగేష్, ఆర్డీ ఓ.కే. ఎస్.బీ. కుమారి, జిల్లా సహ కార అధికారి రామకృష్ణ, తహసీల్దార్,జయంత్,తదితరులు పాల్గొన్నారు.

## రాంచంద్రాపూర్ కాలనీలో రూ.52.90 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



కరీంనగర్ కార్పొరేషన్, జులై 24 (ప్రజాజ్యోతి):- కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ రాంచంద్రాపూర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులు రూ. 52.90 లక్షలతో చేపట్టనున్న ఈ సి.సి. రోడ్డు పనులకు నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ –వేణు, స్థానిక ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసం సందర్భంగా ఎంపీయూపీఎస్ హిమ్మత్‌నగర్‌లో మెహందీ వేడుకలు



వీణవంక, జూలై 24 (ప్రజాజ్యోతి) ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని హిమ్మత్‌నగర్ ఎంపీయూపీఎస్ పాఠశాలలో శుక్రవారం మెహందీ (గోరింటాకు) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయినులు చేతులకు సహజసిద్ధమైన గోరింటాకును అలంకరించుకుని సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనే సత్యం మాట్లాడుతూ, విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో మెహందీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత, ప్రియాంక, రాధవ కృతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## విధి నిర్వహణలో గుండెపోటుతో అగ్నిమాపక ఉద్యోగి మృతి



జమ్మికుంట, జూలై 24 (ప్రజా జ్యోతి): జమ్మికుంట ఫైర్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వీణవంకకు చెందిన మౌటం అరవింద్ (29) గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతి చెందాడు. పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... అరవింద్ విధుల్లో ఉండగానే ఉదయం అస్వస్థతకు గురికావడంతో సహచర ఉద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందాడు. ఈ ఘటనతో ఫైర్ స్టేషన్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. గత ఏడాది ఆగస్టులోనే అరవింద్‌కు వివాహం జరగగా, ఏడాది తిరగకముందే ఆయన మృతి చెందడం కుటుంబ సభ్యులు, సహచరులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. మృతుని తండ్రి సారయ్య పిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.

## మూతపడిన ఆశ్రమ పాఠశాల...

# కబ్జాదారుల కన్ను..?

- 33 ఏళ్ల విద్యాసేవకు తెర
- కబ్జాల ముప్పులో విలువైన ప్రభుత్వ స్థలం
- తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కు ప్రజల డిమాండ్



జమ్మికుంట, జూలై24 (ప్రజాజ్యోతి): ఒకప్పుడు పేద విద్యార్థులకు విద్యతో పాటు వసతి కల్పిస్తూ వేలాది మంది జీవితాలకు బాటలు వేసిన జమ్మికుంట సాంఘిక సంక్షేమ ఆశ్రమ ప్రాథమిక బాలికల పాఠశాల నేడు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. 2023లో అడ్మిషన్లు లేక మూతపడిన ఈ పాఠశాల భవిష్యత్‌పై ఇప్పటికీ అధికారులలో, రాజకీయ నాయకులలో ఎలాంటి స్పష్టత లేకపోవడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణ నడిబొడ్డున ఉన్న విలువైన ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉండడంతో కబ్జాల భయం వెంటాడుతోంది. జమ్మికుంట నూతన మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్నప్పటికీ స్థానిక కౌన్సిలర్లు ప్రతినిత్యం పాఠశాల ముందు నుంచి వెళ్తున్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తు కోసం అధికారులతో స్పందించిన నాథుడే కరువయ్యాడు.

**33 ఏళ్ల విద్యాసేవకు ముగింపు:**

1991కు ముందు ప్రత్యేక సొసైటీ ఆధ్వర్యంలో బాలికల కోసం ఏర్పాటు చేసిన ఈ ఆశ్రమ పాఠశాల, 1991 నుంచి 2023 వరకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు హాస్టల్ సౌకర్యంతో విద్యను అందించింది. పేద, వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణను అందిస్తూ ఎన్నో కుటుంబాల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఈ విద్యాలయం, అడ్మిషన్లు తగ్గిపోవడంతో చివరకు మూతపడింది. గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగించే బదులు ఇంత విశాల మైదానం ఉన్న పాఠశాలలో కొనసాగిస్తే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన మెరుగైన వసతులు కల్పించవచ్చని విద్యా అభిమానులు కోరుకుంటున్నారు.

**ఆధునిక భవనం కోసం 80 లక్షలు మంజూరు:**

ఆశ్రమ పాఠశాల కోసం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ ఆధునిక భవనం నిర్మాణం కోసం 2013లో అప్పటి కరీంనగర్ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎంపీ నిధుల నుంచి రూ. 80 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అయితే నిర్మాణం మాత్రం ఈ ప్రదేశం లో ఎక్కడ జరుగలేదు. దింతో భవనం శిథిలావస్థలోనే నిలిచిపోయింది. సరైన మౌలిక వసతులు లేకపోవడం కూడా అడ్మిషన్లు తగ్గడానికి కారణమైందని మాజీ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ప్రస్తుత మండల విద్యాధికారిని హేమలతని ఆశ్రమ పాఠశాల పై వివరణ కోరగా 2023లో మూతపడిందని పాఠశాలకు గతంలో మంజూరైన 80లక్షల నిధుల గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.. భవిష్యత్తులో పాఠశాల పున ప్రారంభించాలంటే జిల్లా విద్యాధికారి మంత్రుల సహాయంతో మళ్లీ పాఠశాల పున ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు.



**గతం లో కబ్జాకు గురైన పాఠశాల స్థలం:**

సాంఘిక సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలకు ఒకప్పుడు సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాఠశాల స్థలం ప్రస్తుతం ఎకరన్నరకు కుదించుకుపోయిందని స్థానికులు చెబుతున్నారు. గతంలో ప్రభుత్వ భూమిలో కొంత భాగాన్ని కబ్జాదారులు ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్న వారు ఉండగా, మరికొందరు ఆ స్థలాలను విక్రయించి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినట్లు సమాచారం. మిగిలిన భూమి కూడా ఖాళీగా ఉండడంతో మరిన్ని కబ్జాలు జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. పాఠశాలలో పనిచేసిన ముగ్గురు ఉపాధ్యాయుల్లో ఒకరు పదవీ విరమణ చేయగా, మరొకరు సాంఘిక సంక్షేమ కార్యాలయంలో, ఇంకొకరు కరీంనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పాఠశాల మూతపడిన తర్వాత ఆ ప్రాంగణం పూర్తిగా నిరుపయోగంగా మారింది.

**తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మించాలి:**

జమ్మికుంట నూతన మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఈ విలువైన ప్రభుత్వ స్థలాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ నియోజకవర్గానికి సంబంధించి ఈ ఆశ్రమ పాఠశాల స్థలంలో నిర్మించినట్లయితే నియోజకవర్గ విద్యార్థులకు అందరికీ రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుంది. దీనిపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్, నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చొరవ తీసుకొని జమ్మికుంట పట్టణానికి ప్రభుత్వ తెలంగాణ పబ్లిక్ స్కూల్ వచ్చేలా కృషి చేయాలని విద్యా అభిమానులు , విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ భూమి పరిరక్షించబడటంతో పాటు నియోజకవర్గ ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ స్థలంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని ప్రజా అవసరాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నారాయణపూర్ గ్రామంలో పర్యటించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

**ప్రజా సమస్యలను వివరించిన సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి – మధు.**

గంగాధర జూలై 24: (ప్రజా జ్యోతి): గంగాధర మండలం నారాయణపూర్ గ్రామ రిజర్వాయర్ ప్రాంతాన్ని కరీంనగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (లాండ్ అక్విసిషన్) బండి రాజేశ్వరి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి – మధు గ్రామ సమస్యలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, గిర్ధవార్ ఈ. సంతోష్ కుమార్, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

- విద్యార్థులకు యూనిఫాంలు అందించాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -24 (ప్రజాజ్యోతి) ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, ఆరుతడి పంటల సాగు, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, పంటల వైవిధ్యీకరణలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలను ప్రభుత్వం అభినందిస్తుందని, వారు అమలు చేసిన కార్యాచరణను ఇతర జిల్లాల్లో కూడా అమలు చేస్తామని తెలిపారు. కంది, పెసర, మినుములు, ఇతర పప్పుధాన్యాలు, అలసందలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. . వచ్చేనెల 30 వ తేదీ వరకు ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందేలా పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. పాఠశాల యూనిఫాంల సరఫరా నిర్ణీత గడువులో ఈ ప్రక్రియ పూర్తికావాలని ఆదేశించారు.

**ఒక ఎకరం ఖాళీగా వదలవద్దు**

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నీటి వనరులు ఉన్న రైతులు మినహా మిగతా వ్యవసాయ భూములు ఖాళీగా వదిలేయకుండా చూడాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయా పంటలకు సంబంధించిన అన్ని విత్తనాలు సిద్ధంగా పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు నిర్ణీత గడువు లోపు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారుల పరస్పర సమన్వయంతో పని చేస్తూ సకాలంలో విద్యార్థులు అందరికీ ఏకరూప దుస్తులు అందేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా విద్యాధికారి మొండయ్య, నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, వివిధ సంక్షేమ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# మానస చిల్డ్రన్ హాస్పిటల్ తనిఖీ చేసిన ఐదు సభ్యుల కమిటీ



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై 24 (ప్రజాజ్యోతి) సిరిసిల్లలోని మానస చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను శుక్రవారం ఐదుగురు సభ్యుల కమిటీ తనిఖీ చేశారు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మానస చిల్డ్రన్స్ హాస్పిటల్లో రోగుల నుండి అధిక వైద్య ఛార్జీలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల కమిటీ శుక్రవారం ఆసుపత్రిని తనిఖీ చేసింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అమలవుతున్న చికిత్స విధానాలు, రోగులకు జారీ చేసిన బిల్లులు, వసూలు చేసిన వైద్య ఛార్జీలు, సంబంధిత రికార్డులు ఇతర పత్రాలను కమిటీ సభ్యులు పరిశీలించారు. అలాగే ఆసుపత్రి యాజమాన్యం నుండి వివరణలు తీసుకొని, అవసరమైన వివరాలను సేకరించారు. పరిశీలన అనంతరం సంబంధిత అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఈ తనిఖీలో డా. నాగేందర్ బాబు, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డిప్యూటీ డీఎంహెచ్ఓ), డా. సౌమ్య, డా. పూర్ణచందర్, డా. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వొడితెల రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా అన్నప్రసాద వితరణ.. అమ్మ ఫౌండేషన్



వీణవంక, జూలై 24 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో మాజీ రాజ్యసభ సభ్యులు వొడితెల రాజేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకుని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం 76వ శుక్రవారం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ, వొడితెల రాజేశ్వరరావు తన రాజకీయ జీవితాన్ని పేద ప్రజల సేవకే అంకితం చేశారని, ఐదు దశాబ్దాల పాటు తెలంగాణ ప్రజలకు విశేష సేవలందించిన నాయకుడని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకుంటూ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని, పేపర్ ప్లేట్లు, డిస్పోజబుల్ గ్లాసులు ఉపయోగించకుండా మోదుగాకుల విస్తర్లలో భోజనాలు వడ్డిస్తున్నామని వివరించారు. పర్యావరణ హిత కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వంకు గణేష్ కళాబృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్నప్రసాద వితరణలో పాల్గొనదలచిన భక్తులు 9908440540, 9989737010 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, ఆలయ చైర్మన్, టీపీసీసీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మల్లారెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మన్న ముదిరాజ్, కర్రె నర్సయ్య, దూలం కనుకయ్య, కొలిపాక ఎల్లయ్య, అమ్మ ఫౌండేషన్ సభ్యులు కాంతాల సంపత్ రెడ్డి, కర్రె వెంకటస్వామి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రధాన్ తో పాటు ప్రధాని రాజీనామా చేయాలి– నీట్ పేపర్ లీకేజ్ పై ప్రభుత్వానిదే బాధ్యత – ఉద్యమకారులపై ప్రభుత్వ ధమనకాండ సరికాదు బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్



కరీంనగర్కార్పొరేషన్, జూలై 24(ప్రజాజ్యోతి ):- నీట్ పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా రాజీనామా చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ డిమాండ్ చేసారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సామాజిక వేత్తలు, విద్యార్థి ఉద్యమకారులు గత మూడు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తుంటే, వారిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాశవికంగా లాఠీఛార్జ్ చేయించి, బాష్పవాయువు ప్రయోగింపచేసి, పెల్లెట్ల వర్షం కురిపింపచేసి దమనకాండ సృష్టించిందన్నారు. ఈ అమానుష ఘటనలో ఒక యువతి మృతి చెందగా, వందలాదిమంది నిరసనకారులకు తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రం లీకేజ్ వల్ల మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి ఉద్యమకారులను అరెస్టు చేయడం ప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థి, యువజన, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను విడనాడకపోతే తీవ్రస్థాయి ఉద్యమాలకు తెరలేపుతామన్నారు.

## కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు బట్టల పంపిణీ

**సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి**



**తంగళ్ళపల్లి జూలై 24(ప్రజా జ్యోతి)** కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని "గిఫ్ట్ ఎ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తంగళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి పారిశుద్ధ కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికుల సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బొల్లి రామ్మోహన్,బండి దేవదాస్,గజబింకార్ రాజన్న,పడిగల మానస,పూసపెల్లి సరస్వతి, కోడి అంతయ్య,అంకారపు రవీందర్,వల్లకొండ వేణుగోపాలం రావు,శివజ్యోతి,గుగ్గిళ్ల అంజయ్య,సురభి నవీన్‌రావు,బుస స్వప్న-లింగం,అసాని శ్రీకాంత్ రెడ్డి,సద్దరోజ,ఎగుమామిడి సరిత-విజయేందర్ రెడ్డి,గంగ హన్మంత్ రెడ్డి,కందుకూరి రామాగౌడ్,గణప మదన్ రెడ్డి,కర్నె బాలయ్య,జంగంపల్లి శేఖర్,బిక్షపతి మహేందర్,పారిశుద్ధ కార్మికులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి ఆరోగ్యాన్ని పెంచండి...

**- పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్....**



**ఎల్లారెడ్డిపేట జూలై 24 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు దుంపిన రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు . శుక్రవారం తన ఇంటి ముందు ఉన్న పలు రకాల మొక్కలను పలువురికి పంపిణీ చేశారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆహ్లాదకరమైన ఆక్సిజన్ అందుతుందని ఈ సందర్భంగా అన్నారు . గత 15 సంవత్సరాల నుంచి నిరాటంకంగా మొక్కల పంపిణీ చేస్తున్న పర్యావరణ ప్రేమికుడు రమేష్ పలువురు అతనిని అభినందించారు ఈ కార్యక్రమంలో మండలసీనియర్ పాత్రికేయుడు బుగ్గ కృష్ణమూర్తి శర్మకు సద్ది లక్ష్మారెడ్డికి ప్రముఖ కవి వాసవిని పరశురాములు కు మొక్కలు పంపిణీ చేసి మొక్కలు నాటడం అని పిలుపునిచ్చారు. దానిమ్మ ,గన్నేరు ,తులసి ,అలవీరు, వేపా ,ఖర్జూర ,సీమ తంగేడు ,సత్యనారాయణ మొక్కలను పంపిణీ చేశారు.

# అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**-రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిలో ప్రతి పనికి గడువు విధించి.. నిర్మాణాలు చేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-వీటీఏడీఏ పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -24 (ప్రజాజ్యోతి)** వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం దేవాదాయ శాఖ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, ఎన్పీడీసీఎల్, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రతి పనికి గడువు నిర్ణయించి.. పూర్తి చేయాలని ఆదేశించారు. . అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాజ రాజేశ్వర ఆలయానికి చెందిన నూతన గోశాల స్థలం కేటాయింపు, మిగతా పనుల పురోగతిని రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో తుది దశ పనులను త్వరితగతిన చేయాలని సూచించారు. టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై మున్సిపల్, పర్యాటక శాఖ అధికారులకు సూచనలు చేశారు. బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు చేపడుతున్న 80 ఫీట్ల రహదారి విస్తరణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రహదారి నిర్మాణం, ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణం, ఇతర పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సందర్శనలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహ చారి, పర్యాటక శాఖ ఎస్ ఈ సరిత, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఆలయ ఈఈ రాజేష్, నీటి పారుదల ఈఈ దయాకర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఎన్పీడీసీఎల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# భవిష్యత్తు తరానికి రోల్ మోడల్ కేటీఆర్...

**- సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు..**

**- కేటీఆర్ జన్మదిన రక్తదాన శిబిరం**



**రామడుగు, జూలై 24 (ప్రజా జ్యోతి)** భవిష్యత్తు తరానికి రోల్ మోడల్ అని రామడుగు సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంలో తల సేమియా వ్యాధి బాధితులకు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి రక్తదాన శిబిరంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రవీందర్ రెడ్డి, గాదె మధుకర్ రెడ్డి, బండారి ప్రవీణ్, సంజీవరావు, నాగ శేఖర్, పూడూరి మల్లేశం, పాపిరెడ్డి, ఆరేపల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు

**కరీంనగర్ క్రైం, జూలై 24 (ప్రజాజ్యోతి):** అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశారు,సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరు అభిలాష్, బొమ్మకల్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని పోలు గణేష్ ఆదేశాల మేరకు మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నాడు. దుర్శేడ్ గ్రామంలోని గోపాల్పూర్ ఎక్స్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు ట్రాక్టర్‌ను అడ్డుకుని తనిఖీ చేయగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ట్రాక్టర్‌ను సీజ్ చేసి అభిలాష్‌తో పాటు యజమాని పోలు గణేష్‌పై కేసు నమోదు చేశారు. అనంతరం తదుపరి చర్యల కోసం నిందితులను కోర్టుకు పంపించినట్లు సీఐ తెలి



# వాట్సాప్ పిలుపు.. రూ.70 వేల సహాయం

**– ఆపదలో అండగా నిలిచిన 1990--91 బ్యాచ్**





**కొడిమ్యాల, జూలై 24,(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సహ విద్యార్థి చెట్టుపల్లి హరెందర్ 1990--91 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు అండగా నిలిచారు. వాట్సాప్ గ్రూప్‌లో సమాచారం అందిన వెంటనే స్పందించిన సభ్యులు తమ వంతు విరాళాలు అందించి రూ.70 వేల నిధిని సమకూర్చి చికిత్స ఖర్చుల కోసం అందజేశారు. పలువురు మిత్రులు ఆసుపత్రికి వెళ్లి హరెందర్ ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అవసరంలో తోడుగా నిలవడమే నిజమైన స్నేహమని, భవిష్యత్తులోనూ బ్యాచ్ సభ్యులకు ఇదే విధంగా అండగా ఉంటామని వారు తెలిపారు.

# జగన్నాథ రథయాత్రలో కాంగ్రెస్ నేతలు



**మెట్‌పల్లి, జూలై 24, ప్రజా జ్యోతి:** మెట్‌పల్లి పట్టణంలోని 12వ వార్డు నుంచి ప్రారంభమైన శ్రీ జగన్నాథ రథయాత్రలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్, హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. రథయాత్ర ప్రారంభానికి ముందు శ్రీ జగన్నాథ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, జగన్నాథుని రథాన్ని తాళ్లతో లాగుతూ భక్తి భావంతో రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథుని ప్రవచనాలను ఆలకించి, నిర్వహించిన సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అల్లాల సత్యం, బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, జిల్లా రైతు నాయకుడు లక గంగారెడ్డి, బాజిరెడ్డి మోహన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**కథలాపూర్, జూలై 24(ప్రజాజ్యోతి):** కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, స్టేషన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. స్టేషన్‌లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, విధుల్లో క్రమశిక్షణ పాటించడంతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. తనిఖీ



సందర్భంగా ఎస్ఐ రవికిరణ్ అడిషనల్ ఎస్పీకి స్టేషన్‌లోని రికార్డులు, పనితీరు వివరాలను వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**– అదనపు కలెక్టర్ బీఎస్ లత**



**మేడిపల్లి, జూలై 24 ప్రజా జ్యోతి** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడిపల్లి మండలం తొంబరావుపేట గ్రామంలో బీఎల్‌వోల ఇంటింటి ఫారాల పంపిణీ, వివరాల నమోదు, ఓటర్లకు అవగాహన కల్పన కార్యక్రమాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలు అందజేయాలని, వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులను గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూసర్వే--రీ సర్వే కార్యక్రమంలో భాగంగా తొంబారావుపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. సర్వే అండ్ బౌండరీ యాక్ట్--1923 నిబంధనలు, భూముల రీ సర్వే విధానం, సర్వే ప్రక్రియపై రైతులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. రీ సర్వే పనులను గ్రామసభల ద్వారా వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునిందర్ , సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## గిడ్డంగుల్లో పంట నిల్వతో లాభాలు



**కొడిమ్యాల,జూలై 24,(ప్రజాజ్యోతి):** రైతులు పండించిన పంటను గుర్తింపు పొందిన గిడ్డంగుల్లో నిల్వ చేసి, వేర్‌హౌస్ రసీదు ఆధారంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చని నిపుణులు తెలిపారు. వేర్‌హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ (డబ్ల్యూడీఆర్ఏ) చట్టంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సదస్సు నిర్వహించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మేనేని రాజనర్సింగరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డబ్ల్యూడీఆర్ఏ చట్టం లక్ష్యాలు, గిడ్డంగుల నమోదు, పంట నిల్వ, వేర్‌హౌస్ రసీదు ఆధారంగా రుణాలు పొందే విధానంపై వివరిం చారు. గిట్టుబాటు ధర వచ్చే వరకు పంటను నిల్వ ఉంచుకోవచ్చని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీఎం డైరెక్టర్ శ్యాంకుమార్, సహకార శాఖ సీనియర్ అసిస్టెంట్ స్వప్న, మాజీ చైర్మన్ గుడి మల్లికార్జున్‌రెడ్డి, గంగాధర్, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివారం ఉచిత నవోదయ మెగా టాలెంట్ టెస్ట్,




**ఎండపల్లి జూలై 24 ప్రజా జ్యోతి** ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న నవోదయ మెగా టాలెంట్ టెస్ట్ కోసం ఆసక్తి కలిగిన ప్రస్తుతం 5 వ తరగతి చదువుతూ, నవోదయలో కోచింగ్ తీసుకోవాలనుకునే విద్యార్థులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షద్వారా విద్యార్థుల మేధస్సు, తార్కిక ఆలోచనా సామర్థ్యం, గణిత నైపుణ్యాలు, సాధారణ విజ్ఞానాన్ని అంచనా వేయనున్నారు. ఈపరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నవోదయ కోచింగ్ అకాడమీలో కోచింగ్ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాస్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు,జులై 26 . ఆదివారం రోజున 11 గంటలకు మా కార్యాలయం ప్రగతి కోచింగ్ అకాడమీ రాజారాంపల్లి, ఎస్ ఆర్ గార్డెన్ పక్కన ,,హనుమాన్ ఆలయానికి వెళ్ళే దారిలో గల ప్రగతి కోచింగ్ అకాడమీ లోపరీక్షకు హాజరుకావాలనుకునే విద్యార్థులు నిర్ణీత సమయంలో విద్యార్థులు తమ వెంట పరీక్షా ప్యాడు , పెన్ను తో హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు,మిగతా వివరాలకు కింది 9505736055, అలాగే 96033 45456 ఫోన్ లో సంప్రదించాలని తెలిపారు,